
స్పందనకు ప్రతిస్పందన కావాలన్న కోరిక సహజం అయితే, ఆ స్పందన ప్రత్యేక మనస్తత్వాన్ని ప్రదర్శించుకొనేదిగాక, సర్వసాధారణమైందిగా వుంటేనే ఉభయులకూ క్షేమం.

**'జావా' చప్పుడు వినిపిస్తే మా బావగారు గుర్తొస్తారు!**

'వీక్ ఎండ్'లో ఆయన బైక్ వెనకాల కూర్చుని నేను క్లబ్బు కెళ్ళడం, అతని డ్రైవింగులోని మేన్లీనెస్ - కమ్ - కేర్లెస్‌నెస్‌ని చూడ్డం గుర్తొస్తుంది. స్విమ్మింగ్ పూలు, బిలియర్డ్స్ టేబిలు, డిమ్‌లైట్ల బారు, అందులో పొంగే బీరు, పేకాట టేబిలు, నవ్వుల ఏపిల్‌పళ్ళ మొహాలు, ఫేషను, ఆర్టిఫిషియాలిటీతో కూడిన బ్యూటీ... అన్నీ, అన్నీ గుర్తొస్తాయి. ఆయన లెటర్ రాయను. ఆయనకి నేనూ రాయకపోవడమే బెటర్! లెటర్‌లో మేం ఏం రాసుకోం.

# ఉత్తరకుమార

చాగంటి శంకర్



మా ఫ్రెండ్‌షిప్‌కి ఓ ఏకాంత ప్రదేశం. కాస్త ఆవేశం కావాలి. అప్పుడు మాటలు మా నోళ్ళంట సెలయేటి నీళ్ళల్లా దొర్లుతాయి 'వళ్ళ' రాళ్ళలోంచి! పాపాయి (నా అక్క). నేనూ. ఆయనా కలిసి 'క్వాలిటీ' హోటల్లో అయితేనే నవ్వగలం! ఉద్యోగం లేనప్పుడు. డబ్బుల సంపాదన లేనపుడు. 'నవ్వుల సంపాదన' వాళ్ళతో నాకు!!

మా ఊరు గుర్తొస్తే సుబ్బారావు కనిపిస్తాడు నా కళ్ళకి. నవ్వుతూ వదిన కనిపిస్తుంది. సుప్రభ అప్పుడప్పుడు ఏడుస్తూ, ఎప్పుడూ నన్ను ప్రొద్దున్న లేపుతూన్నప్పటిలా కనిపిస్తుంది. నీలిమ సుప్రభతో పోట్లాడుతూన్నట్లు కనిపిస్తుంది. సుబ్బారావు అయితే నిద్రకళ్ళతో. వదిన కళ్ళల్లోని భాషతో "కేరమ్సు ఆడలేనింక" అంటూ కనిపిస్తాడు (రాత్రి రెండుదాకా మేం కేరమ్సు ఆడేవాళ్ళం!). వాడు ఉత్తరం రాయడు. ఎందుకో తెలుసా? వాడికి అవసరంలేదు (అభిమానం లేక కాదు!) కాఫీ యిచ్చే వదిన, స్కూళ్ళకి ఎర్ర యూనిఫారంతో వెళ్ళే యిద్దరు కూతుర్లు (సుప్రభ. నీలిమలు) వాళ్ళ హోం వర్కులతో వాడికి తెల్లారుతుంది. తరవాత పరిచర్యల్ని విసుక్కోకుండాచేసే వదిన వెన్నతో భోజనం వెన్నలాంటి మనసుతో పెట్టి ఆఫీసుకి సాగనంపుతుంది. ఆఫీసులో సాయంత్రం అవుతుంది. చీకటి పడుతూంటే వీధి గుమ్మంలో నిల్చుని ఎదురు చూసే వదినకి వాడు ఎప్పుడూ ఆశాభంగం చెయ్యలేదు. మొహం కడుక్కుని జాఫిరీలో వాడు కూర్చుంటే పిల్లలూ ఉంటే నేనూ గుర్నాథుetc.... లతో భోజనం రాత్రి పది అవుతుంది. సో వాడికి తీరికేది?? వదిన ఏదైనా ఊరెళ్తే రోజుకో లెటర్ రాస్తాడు ఆవిడకి! అయినా నాకూ. వదినకీ తేడా లేదూ??

పోనీ వదిన రాస్తుందా అంటే, రాయదు! ఒక్క మాటలో 'డెలికసీ'! సంప్రదాయాలు. పెద్దవాళ్ళ నడవడులు. వాళ్ళ మూఢాచారాలతోపాటు నవీన ప్రపంచం. దాని పెరకువ. అభిమానపు విలువ తెలుసున్నా, కాగితం మీద నాకు రాసేందుకు కలం పెట్టేసరికి బాగోదు అన్న పదం పాళీలో పరకాయ ప్రవేశం చేసి ఆపించేస్తుంది. కలశధారకి అడ్డు వడ్డ శుక్రాచార్యులవారి కన్నులా (ఆయన నేత్రాన్ని పోగొట్టుకున్నట్లు - నేత్రంలా మృదువైన విలువైన- దగ్గరతనాన్ని పోగొట్టుకుంటుంది ఈవిడ!).

సుప్రభ. నీలిమలు చిన్నవాళ్ళు. వాళ్ళు నాకు రాసే దగ్గరతనం (నా దృష్టిలో) ఉన్నా, పెద్దయి. అమ్మలాగే తయారై. రాయక, దూరమవుతారు!

గుర్నాధుగాడు లాఫింగ్‌గేస్‌ని ఆఫీసులో స్ప్రెడ్‌చేసి ఏడుస్తూన్న ముసలాళ్ళని సైతం నెరిసిపోయిన గెడ్డాలను రాసుకుంటూ, నల్లబారిన పళ్ళతో నవ్వేలా చేస్తాడు. పోనీ. వాడైనా రాస్తాడా అంటే, వాడు కిళ్ళీబడ్డీల్లోను. హోటళ్ళలోను. సినిమాల్లోను చందమామ పుస్తకంలోను. సుబ్బారావుతో కోర్టువారులోను, డిపార్టుమెంటల్ టెస్టుల్లోను మునిగి మునిగి ఊపిరాడకుండా వుంటూ. నేను గుర్తున్నా. ఉత్తరం రాయడం మటుక్కి గుర్తుకు తెచ్చుకోడు!

నాగేశ్వరరావుగాడు ఆఫీసు పన్లతో. యింటి దగ్గర పెళ్ళాన్ని సైతం చూడ్డానికి తీరికలేకుండా ఉరకలు వేస్తూ రోడ్లంట బిజీ

బిజీగా తిరుగుతూ ఉత్తరం నాకు రాయడు! సాంబగాడు ఉద్యోగాన్వేషణలో రాయడు! వెంకట్. రవీంద్రుడు. సి. ఎల్.. నేను రాయనని రాయరు! (నిజానికి నేను రాస్తాను!!). చిన్న. పాపాయిలు నాకు ఉత్తరాలు రాస్తారు గాని. లేటుగా. అప్పు డప్పుడు ఘాటుగా (తిన్నగా ఉండక. ఏదో వికారపు పనినే చేస్తాండబట్టి) రాస్తూంటారు. నాన్న మేటర్- ఆఫ్- ఫేక్ట్ ఉత్తరాలు. అమ్మ హితోపదేశాలు —

నాకు అవి చాలవు. దూరం నాకు భారంగా. ఉద్యోగం ఉన్నా ఊసుపోకుండా గుర్తుకి అందర్నీ ఏస్తూ. అందరూ నావాళ్ళే అయినా ఎవరి బ్రతుకు వాళ్ళదనీ అందులో పడి అనుకున్న వాటిని సంతృప్తికరమైన ఎక్స్‌టెంట్‌కి ఎవరూ చెయ్యలేరనీ అనుకుంటూ డిస్పరేట్ అవుతాను. అమ్మ అనేది "మూడు వాక్యాల ఉత్తరం రాయరా" అని. చావు కబురు చెప్పేందుకు రాస్తారలా అని పెద్దవాళ్ళ ఉద్దేశ్యం. నాకు చిన్న ఉత్తరం రాయడ మెలాగో తెలీదు. యిరవై ఏళ్ళ జీవితాన్ని ముక్కలు ముక్కలుగా ఒక్కొక్కళ్ళతో గడిపి చనువు. అభిమానం సంపాదించేను మనిషిని నేను ఒక్కణ్నే అయినా అంద రికీ సమానంగా చెందుతాను. ఆఫీసు కొస్తానా? ఓ ఆర్ లు. ఎస్. పి. ఆర్ లు రాయటంతోటీ వాటిని ఎంటర్ చెయ్యడం తోటీ. కేషు- చెక్కులని టేలీ చెయ్యడం తోటీ సరిపోతుంది. ఎం. ఎస్ సి; చదివి ఎల్. ఇ. సి. లో జాయినయ్యేననే బాధ ప్రవేశ్పెషను....; ఒక్కొక్కప్పుడు ఒళ్ళు మండుతూ ఉంటుంది. పదింటికి ఆఫీసుకి వచ్చిన దగ్గర్నుంచి పదకొండు ఎప్పుడవు తుందా అనిపిస్తుంది— ఆ వేళకి కాఫీ కేటిల్‌తో పట్టుకొచ్చి యిస్తారు ఆఫీసులో అందరికీ. అభిమానంతో ఓ "మొబైల్ కేంటీన్"వాడు. అది త్రాగి సిగరెట్టు అంటించి సైకిల్ స్టేండ్‌దగ్గర నిలబడితే నాకు మావాళ్ళంతామనసునిండానిండిపోయి సినీమాహాలుదగ్గర జనంలా తోసుకుంటూ, "మేం ముందంటే మేం ముందు" అని నన్ను కంగారుపెడతారు. లాగిన సిగ రెట్టు పొగ ఊపిరితిత్తుల నిండా నిండినట్లు జ్ఞాపకాలు అనిర్వచనీయమైన అభిమా నంతో మనస్సంతా ఆవరిస్తాయి. అప్పుడు నా కనిపిస్తుంది - నే చూస్తూన్న ప్రపం చాన్ని. నా అనుభవాలని వాళ్ళందరికీ చెప్పాలని. రాయాలని! కాని ఎవడూ తిరిగి రాయడు నేననుకున్న విధంగా! ఎవరికి వాళ్ళకి వాళ్ళ వాళ్ళ కుటుంబా లతో తెల్లారి. తిరిగి చీకటి పడుతుంది వాళ్ళకి నాలా అనుభవాల కుసుమాలను ఉత్తరాల మాలనిచేసి అభిమానపు మెడ లలో వెయ్యాలని వుండదు. నా అతృప్తి అసహాయత. ఏకాకి జీవితం. బాధలు వాళ్ళకి లేవు. నాకున్న మానసిక ఆవేశం వాళ్ళకు రాదు. వాళ్ళది నిశ్చలంగా నిర్మ లంగా కడుపులోని చల్ల కదలని జీవితం! అన్నం బాగా తిన్నాక అరగ్గాలు వరిగె చే మన సత్వం నాది! ఆలోచనలతో మనసుకి ఆయాసాన్ని తెప్పిస్తాను. అర్థంకాని అభి మానాల అనుబంధాలతో గంగవెర్రు లెత్తుతాను!

ఆ వేళ పది గంటల్నుంచి నాకు ఒళ్ళు మండుతూనే ఉంది. పైన ఎండకి మేచ్ అవుతూ. నుదుటి మీంచి చెమటని కక్కు తోంది మెదడు ఆలోచనల్తో అలిసిపోయి కాకీ యూనిఫారమ్‌లో వచ్చిన పోస్టుమేన్ నవ్వుతో నన్ను పలకరించి యిన్‌లేండ్ యిచ్చేడు నాకు. ఆత్రంగా కట్ చేసేను దాన్ని. ఆ హేండ్ రైటింగ్ చూసీచూడ గానే ఎవరో తెలీక తబ్బిబ్బయి వెనక్కి తిప్పి సంతకం చూసేను. ఆర్. ఎ ఎమ్. ఎ. అని వుంది. రమ అని చదివేను 'రమ!!' అనుకొని. కాదు- రామా. అని వర్దుకుని అర్థం చేసుకున్నా. 'మై గుడ్‌నెస్. వీడా!' అనుకుని చదవడం మొదలెటేను. మొదటి పేరా అంతా థేంక్సుల వర్షం— అదే. వాడీ మధ్య యిక్కడికొచ్చి బ్యాంకు ఆఫీసరు టెస్ట్ రాశాడు. వాడికి ఆతిథ్యాన్ని ఎంతో ఆప్యాయతతోయిచ్చేను. మా ఊరిమీదున్న అభిమానాన్నంతటినీ వాడిలో చూస్తూ. ఆనందిస్తూ వాడికి మా యింట్లో వాళ్ళంద రితో పరిచయం. చనువు ఉన్నాయి కనుక మా వాళ్ళని చూసినట్లే ఫీలయి. ఎంతో పొంగిపోయి వాడ్ని బాగా ఆదరించి. సినిమా చూపించి. స్టేషనుకి వెళ్ళి సాగ నంపి మరీ వచ్చేను - దానికి వాడి ఉత్తరం యిది!

నచ్చైనవాడు దొరికేడు. మా స్నేహాన్ని హిమాలయమంత పెంచాలి. నాకున్న బాధల్ని ఈ లెటర్ రైటింగ్ హాబీతో ముంగేయాలి అసలు ఫ్రెండ్‌షిప్ దేనికి? అందులోనూ పెన్ ఫ్రెండ్‌షిప్? అనుభ వాల హాయిని. ఆలోచనల స్థాయిని. జీవి తాన్ని. దానిపై మనదృక్పథాన్నిపరస్పరం తెలుసుకోవడం. దాంతో ఎంతో అనుభూ తుల్ని పొందడం....

లంచ్ బ్రేక్‌లో పైకివెళ్ళలేదారోజు రామూగాడికి ఉత్తరం రాయాలి. నా రాతలో ఎన్నెన్నో తెలియచెయ్యాలి సీట్లోనే కూర్చుని రాయడం మొదలెట్టేను.

డియర్ రామా- నీ ఉత్తరం నా ఎదు రుగా కేషియరు, ఎడిషనల్ కేషియరు ఉన్నారు. నాకు రెండింటికి వెళ్తారు టీకి. మా వాళ్ళంతా వెళ్ళిపోయేరు. నా పక్కగా రెండు కిటికీలు. అవతల వట్టివేళ్ళతెరలు. తడిసినతర్వాత వట్టివేళ్ళలోంచి ఏం వాసన వస్తుందనుకున్నావ్? చాలా బావుంటుంది. రూముని ఎ. సి. చేసి వేసవి కాలపు వేడిని తరిమేయవచ్చు. కాని వీటితో వచ్చే ఆనం దం దాంట్లోలేదు. రంభని కౌగలించుకుంటే వచ్చే ఆనందంపాటి ఈ సువాసనా చేస్తుంది! నేను ఏదో రాస్తాను. దానికి నువ్వు ఏదో రాయి. ఆ 'ఏదో'లో నీ. నా జీవితాలు. నీ. నా అనుభవాలు. ఆలోచనలు వుంటాయి. అవి చదివి నువ్వూ. నేనూ పొందే అనుభూతి చాలా గొప్పది. ఏమంటావ్?

అనుకున్నట్టు అన్నీ అయి. నువ్వు అదృష్టవంతుడివీ అయి యిక్కడే ఉద్యోగం నీకొస్తే ఈ ఉత్తరాలకి డెడ్ స్టాప్! అప్పుడు యిద్దరం హుస్సేన్ సాగర్‌కి రోజూ షికారు కెళ్తాం. నువ్వు నా రూంలోనే వుండొచ్చు. ఆఫీసరునని పోజుకొడుతూ వుంటావా ఏంటికొంపతీసి! అలా కొట్టవులే. నీమీద నాకా నమ్మకం వుంది!

ఏమిటో నా ఆఫీసు. పని బోరుకొట్టే స్తోంది. చేసిందే చేస్తూ. చూసిందే చూస్తూ మాట్లాడిందే మాట్లాడుతూ మోనోట నస్‌గా జీవితం వెళ్తోంది. అందుకే ఈ ప్రపంచంలో మాఫ్ముకోసం మనమంతా అలా వెర్రెత్తిపోతున్నాం. ఏదో కొత్త దనం కావాలనిపిస్తూంటుంది. ఏం కావాలో అర్థం కాదు. ఎందులో అది వుందో అసలు అవగాహనకే రాదు. అందుకే

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!

అమెరికన్లు అలా హిప్పీలయిపోతున్నారు. బ్రతుకు యాంత్రికంగా తయారైతే సన్యసించడాలు, గుడ్డలిప్పుకు గెంతడాలు మిగులుతాయి మా ఎడిషనల్ కేషియర్ ఏదో అడుగుతున్నాడు. కాఫీ కాస్త త్రాగి నా పనిలో మళ్ళీ పడి సాయంత్రం హుస్సేన్ సాగర్ దగ్గర కూర్చుని తీరిగ్గా రాస్తా....

అదే నాకర్థం కానిది. క్రైమ్ గేస్‌ని రాసేవాడు ఫీలవుతాడు. ఉత్తరంలో చదివే వాడికి ఫీలింగు వచ్చేలా ఏం చెయ్యాలా అని చస్తూ వుంటా నేనెప్పుడూ...."

అయిదు దాకా హుషారుగా పనిచేసేను. అందరితో ఓ కొత్త వేగంతో మాట్లాడేను. సాయంత్రం "సరోవర్"కి వెళ్ళి టిఫిను, కాఫీ తీసుకొని ఒక్కణ్ణీ సాగర్ మీంచి నడుస్తూ బయల్దేరా. పల్లీలు కొనుక్కుని ఖాళీ బెంచీమీద కూర్చున్నా. ఎఱ్ఱని సాయం సంధ్య నీళ్ళలో తన అందం తానే చూసుకుని ముడిసిపోతోంది.

"సాయంత్రం ఆరు దాటింది. గాలి చల్లగా నన్ను ఎత్తేసి నా ముందున్న నీళ్ళల్లో పడేస్తుందా అన్నట్లు వీస్తోంది. నువ్వు వెంటనే జవాబురాయాలి. ఆ జవాబు "బేరింగ్ లెటర్" అయినా ఫరవాలేదు! యిచ్చుకుంటా. "బోరింగ్ లెటర్" కాకూడదు!! (ఏదో సరదాకి రాసింది సుమా).

నాకిక్కడ కూర్చుంటే వైజాగ్ గుర్తొస్తుంది. బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి వచ్చే లైటు డాల్ఫిన్సునోస్‌మీంచి వస్తున్నట్లే ఊహిస్తాను.

జంటలు వాళ్ళ కిలకిల నవ్వులు. ట్రాఫిక్ శబ్దాలు. లైట్లు.... ఓహ్ చాలా బావుంటుందనుకో యిక్కడ. ముస్లిమ్ కల్చరు, హిందూ కల్చరు కలిసి ఈ పట్టణంలో మంచి శోభ నిస్తుంది. ఇరానీ కేఫుల్లో అయితే టీ తాగి గంటకి పైగా పాటలు వింటూ, పేపరు చూస్తూ హస్కు వేస్తూ కూర్చోవచ్చు. వాళ్ళు మనల్ని అబ్జెక్ట్ చెయ్యరు. అదే మనవైపు హోటళ్ళలో అయితే టిఫిను, కాఫీ పూర్తయేక అయిదు నిమిషాలు కూర్చుంటే మహాపరాధం చేసేవన్నట్లు చూస్తాయి సర్వరు కళ్ళు మనవైపు "కదుల్తావా లేదా -" అంటాయి అవి! యిప్పుడు రూంకి పోతానా, బోరుకొట్టేస్తుంది. ఏం చెయ్యాలో అర్థంకాదు. అందుకే మగాడికి పిచ్చెక్కిపోతుంది (నాలా ఏకాకిలా వుంటే!). నువ్వు రిటైరాయి. నెక్స్ట్ క్రైమ్ ఓ నవలలా రాస్తాను. యింతకీ నేను గుర్తుంటానా? గుర్తుంటానులే. "లేంప్ ఎండ్ ఫ్లేమ్ ప్రొటెక్టెడ్ బై టు హేండ్స్" - అదే మా సింబల్ - చూసి నవుడల్లా నే గుర్తొస్తా!! వుంటా-" అని ముగించేను రూంకి పోయి కాళ్ళు, చేతులూ కడుక్కొని హుషారికి చిహ్నంగా "నటరాజ్"కి పోయేను.

మర్నాడు పోస్టు చేసేను ఉత్తరం. పిన్‌కోడ్‌తో సహా ఎడ్రసురాసి మరీ క్విక్ మైల్‌లో పోయేలా. అక్కణ్నుంచి మూడ్రోజులు నిరీక్షణ. పోస్టుమేన్ ఒక దేవుడిలా కనిపించేవాడు విరహాన్ని అనుభవించలేనివాడిలా. అక్షరాలలో ప్రేయసిని చూసే ప్రేమికుడిలా అలా చూడక్కర్లేదని అందరి ఊహ కాని, స్నేహితుడి ఉత్తరం కోసం చూడకూడదనేమన్నా ఉందా అన్నది నా వాదం. మూడువెళ్ళేక, నాలుగో రోజున వచ్చిన యిన్‌లేండ్‌ని ఆత్రంగా చింపేను. ఎన్వలప్‌రాస్తే వాడి సొమ్మేం పోయింది అనుకుంటూ. "డియర్ రాజూ, నువ్వేదో కవిలా ఊహించుకుంటున్నావ్! నీ ఉత్తరంచూస్తే నాకు నవ్వొచ్చింది. నీ గొప్పని ప్రతి అక్షరంలోనూ చెప్పుకుంటూ రాసేవు. నాకు తెలియనివనుకుంటున్నావా నువ్వు రాసిన విశేషాలు? అసలు మీ యింట్లో అంతా అంతే! గర్వం మీ రక్తంలో ప్రవహిస్తోంది. ఉత్తరమూ లేదు, స్నేహమూ లేదు, అనుభూతులూ లేవు. చింతకాయ పచ్చడులూ లేవు— నాకవన్నీ బోరు. నువ్విచ్చిన ఆతిథ్యానికి మరోసారి థాంక్స్. జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు తీర్చుకుంటానులే దాన్ని. వుంటా- గుడ్‌బై!!" అని రాసేడు వాడు.

ఒళ్ళంతా చెమట్లు పట్టేయి. ఏదో వుంటుందని సస్పెన్సుతో తెరిచిన ఉత్తరంలో వున్నది ఇది. ఆవేశ కేష్ చేలీ వాలేదు. నాలుగు వాక్యాలే అయినా అవే పదేపదే నా బ్రైన్‌లో తిరిగేయి. పనయితే కాఫీ త్రాగి సాగర్‌కి వచ్చేసరికి చీకటి పడిపోయింది. నాల్రోజుల క్రితానికీ యిప్పటికీ ఎంత తేడా? చల్లని గాలిలో గాని, పచ్చని జంటల కిలకిల నవ్వులలో గాని, ట్రాఫిక్‌లోగాని, బేగంపేట లైట్లలో గాని మార్పులేదు. నాలో నా మనసులో మాత్రం ఉంది! రోగ్, స్కౌండ్రల్, బ్రూట్.... యిలా నాకు తోచినట్లు తిట్టుకున్నా వాణ్ణి. "వీడు ఆఫీసరా?" అనుకున్నా. నా ఉత్తరం యిగోని ఏం చూపించిందోనని రాసిందాన్ని గుర్తుకు తెచ్చుకున్నా. గొప్పనీ, అహాన్నీ ఎక్కడ ఇరికించానో నాకర్థం కాలేదు! బాకుల్లాంటి వాక్యాలు వాడు రాస్తే, మిషిన్‌గన్‌లా నేను రాయగలను. నావాళ్ళను వాడుఏదన్నా అనసి(?) వాళ్ళ వాళ్ళని అనేందుకు నా దగ్గర సరుకు లేదూ? వాళ్ళని తిడుతూ లక్ష తొంభై రాయగలను. స్వార్థాలు, అమానుషత్వాలు, అన్యాయాలు, మనుషుల ప్రవర్తనలూ రాయాలీ అంటే బోలెడు వున్నాయి. మనసుని స్టింగ్ చేసేలా రాయడం సులభం గాని కషమా? నా సామరస్యం వాడికి అపహాస్యంగా తోచింది. మంచినీ, చెడ్డనీ, అవసరాన్నీ, అభిమానాన్నీ తెలియజేసుకోడానికిగాని దూషణకా ఉత్తరాలు? అందుకా పోస్టలు కమ్యూనికేషను??

వాడి శరీరాన్ని ఎన్ని ముక్కలు చెయ్యగలనో అన్నీ చేసేను. సాగర్‌లోకి విసరేసేను. పిచుకల్లా అవి ఎగిరి నీళ్ళల్లో పడ్డాయి. నిర్మలంగా ప్రవహిస్తూన్న నా మనసు లాటి నీటిలో వాడి ఉత్తరం ముక్కలుపడి బాధనే అలలుగా మార్చేయి. మార్చి మునిగిపోయేయి. కొద్ది సేపటిలో అలలు ఆగిపోయేయి. దూషణకి రూపాన్నిచ్చిన యింగు ఏ మాత్రం హాని చేస్తుంది నా మనసుకి?? "లెట్ హిమ్ గో టు డాగ్స్ -" అన్నట్టు వినిపించింది పోతున్న డబల్ డక్కర్ హారన్!! "బడీ ముష్కిల్‌సే మగర్ దునియామె దోస్త్ మిల్‌తేహై" అంటూ పాడింది ఒకతని చేతిలోని ట్రాన్సిస్టర్!

అసలు నేనెందుకు రాయాలి ఉత్తరాలు? చల్లగాలి ఆహ్లాదం, అందమైన అమ్మాయిల ముత్యాల నవ్వులు, నా ఆఫీసు, నా వర్కు, మనుషులు, మనస్తత్వాలూ నాకు నేనుచూసి, అనుభవిస్తే చాలదూ? అలాగే, మనసులోని బాధని కాగితంమీద వెర్రి పీరు నాట్యం చేయించి పైవాణ్ణి బాధపెట్టేబదులు ఉన్న తెలివినీ, ఆలోచననీ జతచేసి మనలోనే ఆ సంగ్రామాన్ని అణచివేస్తే పోలేదూ? అపార్థాలని, అనర్థాలని తెచ్చిపెట్టే ఉత్తరాలకన్నా ఆలోచనలే నయం! అందుకే రేపు నా కాబోయే శ్రీమతికిలా రాస్తా ఉత్తరం:— డియర్ లతా—లేక—ఉమా—లేక—సంధ్యా-లేక-సమ్ "అనామికా"— నేను క్షేమం. నువ్వు క్షేమమని తలుస్తాను. ఎప్పుడొస్తావో రాస్తే స్టేషనుకొచ్చి కలుస్తాను. ఉంటాను....

ఉచితము! ఉచితము!
తెల్లమచ్చలు
అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:
Bharat Ayurvedashram
P.O. Katri Sarai (Gaya)